క్లుప్తంగా

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా కోరారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెయిల్ ద్వారా సీఎం కార్యాలయానికి వినతిపత్రం పంపించినట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు 2017, 2021 వేతన ఒప్పందాలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ లాభనష్టాలను చూడకుండా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నేటినుంచి టీసీఏ వేసవి క్రికెట్ క్యాంప్

మహబూబ్‌నగర్ క్రీడలు: జిల్లా కేంద్రంలోని శ్రీనివాసకాలనీ టీసీఏ క్యాంప్‌లో మంగళవారం నుంచి ఈనెలాఖరు వరకు వేసవి ఉచిత క్రికెట్ కోచింగ్ నిర్వహిస్తున్నట్లు టీసీఏ సౌత్‌జోన్ ఇన్‌చార్జ్ జి.ప్రేమ్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డు, పదోతరగతి మెమోతో హాజరుకావాలని కోరారు. మిగతా వివరాల కోసం 83414 71197 సంప్రదించాలని సూచించారు.

దామరగిద్ద: తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, భీంరెడ్డి, పీఈటీ వెంకటప్ప అన్నారు. సోమవారం మండలంలోని కాన్‌కుర్తి జెడ్పీఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. ఎస్ఎంసీ చైర్మన్ నర్సింహులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

నవాబుపేట: మండల కేంద్రంలోని మార్కెట్‌లో మహిళలకు చైర్మన్ లక్ష్మయ్య చీరలు పంపిణీ చేశారు. సోమవారం ఆయన వివాహ వార్షికోత్సవం హమాలీ, మార్కెట్ వ్యాపారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించారు. జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య, వైస్ ఎంపీపీ సంతోష్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం

జడ్చర్ల: అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతున్న ఓ విద్యార్థిని అదృశ్యం అయినట్లు సీఐ రమేశ్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని పెద్దపల్లి కి చెందిన నాగసాల సరిత(17) హైదరాబాద్‌లో అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతోంది. సెలవులు ఉండడంతో ఇంటికి వచ్చిన సరిత గత నెల 29న అర్ధరాత్రి నుంచి కనిపించకుండా పోయింది. చుట్టుపక్కల, బంధువుల దగ్గర వెతికినా ప్రయోజనం లేకపోయింది. అయితే తమ కూతురుకు ఓ వ్యక్తి నుంచి తరుచుగా ఫోన్లు వచ్చేవని, అతనే కారణమయి ఉంటాడని తల్లి మణెమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నేడు గార్లపహాడ్‌లో వంటావార్పు

కోయిల్‌కొండ: మండలంలోని గార్లపహాడ్‌ను మండలంగా ప్రకటించాలని చేపట్టిన రిలేదీక్షలు 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద్ద ఎత్తున మంగళవారం వంట వార్పు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జేఏసీ కన్వీనర్ రాముానాయక్ తెలిపారు. 15గ్రామాల ప్రజలు గార్లపహాడ్‌ను మండలం చేయాలని మద్దతు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు రావాలని ఆయన కోరారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు

హన్వాడ: జిల్లాకేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ చేపట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి.. మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు సరికావని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం నిరసన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గం లో మంత్రి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేశారని అన్నారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని ప్రధానరహదారిపై దహనం చేశారు. ఎంపీపీ బాల్‌రాజు, నాయకులు అనంతరెడ్డి, పెద్దర్పల్లి సర్పంచ్ వెంకన్న, మల్కన్న, తదితరులు పాల్గొన్నారు.

'దళితబంధు రాబందులను బహిష్కరించాలి'

మహబూబ్‌నగర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం దళితుల బంధు పేరుతో ప్రతీ నియోజకవర్గంలో వందమందికి రూ. 10 లక్షలు ఆర్థిక సాయం చేయడం హర్షించదగ్గ విషయమని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి అన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొందరు ఎమ్మెల్యేలు దళితబంధు పథకం కింద ఇచ్చిన రూ. 10 లక్షలలో కమీషన్ పేరుతో రూ. 3 లక్షలు వసూలు చేశారని సీఎం కేసీఆర్ స్వయంగా చెప్పారని, అలాంటి రాబందు ఎమ్మెల్యేలను చట్ట సభల నుంచి శాశ్వతంగా బహిష్కరించాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు జి.చిన్న, నాయకులు శ్రీనివాసులు, రవికుమార్, ఆనంద్, ఈశ్వర్ పాల్గొన్నారు.

కంటి వెలుగు

ఊట్కూర్: మండలంలోని ఓబ్లాపూర్ లో సోమవారం జెడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకరమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ ఆస్పత్రి వద్ద.



హన్వాడలో..



చిన్నచింతకుంటలో..



మాట్లాడుతున్న మోహన్

కదంతొక్కిన కార్మిక లోకం

సాక్షి, నెట్‌వర్క్ : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లావ్యాప్తంగా సీఐటీయూ, సీపీఐ, సీపీఎం, ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, ఇఫ్టూ, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు తమ హక్కుల కోసం నినదించారు. ఈ సందర్భంగా కార్మికులు ఎర్ర జెండాలు చేతపట్టుకొని ర్యాలీలు చేశారు. కూడళ్లు, కార్మిక సంఘాల కార్యాలయాల వద్ద ఎర్ర జెండాలు ఎగురవేశారు. కార్మికుల సమస్యలు, హక్కుల సాధన కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహితి జిల్లాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహించిన 'మేడే జనకవనం' అలరించింది. ప్రముఖ కవి వైద్యం భాస్కర్ రూపొందించిన మేడే ఆడియో సీడీని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాములు, కవి నందిగామ కిషోర్, కవి బోల యాదయ్య, తెలంగాణ సాహితి రాష్ట్ర అధ్యక్షుడు వల్లభాపురం జనార్దన్, జిల్లా అధ్యక్షుడు ఖాజా మైనొద్దీన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ వెంకన్న, బీఆర్ఎస్‌కేవీ ప్రధాన కార్యదర్శి విఠల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్లు బస్వరాజ్ గౌడ్, నర్సిములు, వైస్ చైర్మన్‌గణేష్, కౌన్సిలర్లు కిషోర్, శ్రీనివాస్‌రెడ్డి, అనంత్‌రెడ్డి, సత్యానారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, గణేష్‌యాదవ్, హరికుమార్, పవన్‌శివ, శంకర్, చెన్నయ్య, రాజు, మదు, శేఖర్, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు జితేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి , చంద్రకళ, ఎంపీటీసీలు, బాలయ్య, వెంకటేశం, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీకాంత్, నాయకులు కిల్లెగోపాల్, భరత్, జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్ఎం ఖలీల్, రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, జిల్లా ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు దేవదానం, కోళ్ల వెంకటన్న, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములుయాదవ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జగన్, ఉపాధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి మోహన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కుర్మయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు రాములు, జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య, టీజీజీ చైర్మన్ వాల్యానాయక్, గుడిసెల యాదయ్య, వైస్ ఎంపీపీ వెంకటచారి పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లో మేడే సీడీని ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు తదితరులు



భూత్పూర్‌లో జెండావిష్కరణ చేస్తున్న కార్మిక సంఘం నాయకులు



బాలానగర్‌లో..



నవాబుపేటలో ర్యాలీ చేస్తున్న కార్మికులు



మహమ్మదాబాద్‌లో కార్మిక సంఘం జెండాను ఎగురవేస్తున్న నాయకులు.



మహబూబ్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



దేవరకద్రలో మేడే సందర్భంగా ర్యాలీ తీస్తున్న ఇఫ్టూ నాయకులు



జడ్చర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

'కార్య'దక్షత కనిపించలేదా?



నవాబుపేటలో కార్యదర్శులకు మద్దతుగా సమ్మెలో పాల్గొన్న సర్పంచులు

నవాబుపేట: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె సోమవారం నిరవధికంగా కొనసాగింది. సర్పంచులు వారికి మద్దతు ప్రకటించారు. సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదయ్య కార్యదర్శుల శ్రమను ప్రభుత్వం గుర్తించాలన్నారు. సర్పంచ్‌లు గోపాల్‌గౌడ్, వెంకటేష్, సత్యం, వెంకటేశ్వర్ రెడ్డి, పురుషోత్తం, సౌజన్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఎంపీపీ సుదర్శన్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలో సమ్మెకు సర్పంచులు మద్దతు తెలిపారు. మండల అధ్యక్షుడు జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : కార్యదర్శుల సమ్మెకు మద్దతుగా ఆయా గ్రామాల సర్పంచులు శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ: మండల సర్పంచులు సోమవారం కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఎంపీపీ బాల్‌రాజు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాలాగౌడ్, టీపీఎయూ, టీడబ్ల్యూఎస్‌యూ కార్మిక సంఘాల అధ్యక్షులు నాగన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ: మండలంలో చేపట్టిన సమ్మెలో కార్యదర్శులు నందకిశోర్, నరేష్, ప్రవీణ్, శ్రీధర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గండీడ్: మండలంలో చేపట్టిన సమ్మెకు కొమ్మిరెడ్డిపల్లి ప్రభాకర్‌రెడ్డి, నంచర్ల సర్పంచ్ భర్త నారాయణ మద్దతు తెలిపారు. రవికుమార్, వెంకటరాములు, హాజీ, శిరీష, ప్రవళిక, చెన్నకేశవులు పాల్గొన్నారు.

అడ్డాకుల: అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాల్లో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె సోమవారం కొనసాగింది. జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి సమ్మె వద్దకు చేరుకుని వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహేందర్, అఖిల్, నాగేందర్, సురేష్, మురళి, ప్రత్యూష, కల్యాణి, సరస్వతి తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

అడ్డాకుల: మండలంలోని చిన్నమునుగల్‌ఛేడ్‌లో సోమవారం సీసీరోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. వనపర్తి నియోజకవర్గంలోని గ్రామమైనందున రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సీడీఎఫ్ ద్వారా రూ.10లక్షలు మంజూరు చేశారు. దీంతో జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి పనులను ప్రారంభించారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో కోఆప్షన్ ఖాజాఫెహరీ, స్థానికులు శ్రీనివాస్‌గౌడ్, చంద్రమోహన్‌రెడ్డి, శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, తిరుపతయ్య, దానేలు, మనోహర్, రాజు, ప్రశాంత్ ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జైలు శిక్ష, జరిమానా

అడ్డాకుల: మద్యం తాగి వాహనాన్ని నడిపిన వ్యక్తికి కోర్టు జైలు శిక్ష, జరిమానా విధించినట్లు అడ్డాకుల ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం...మండలంలోని పెద్దమునుగల్ ఛేడ్ గ్రామానికి చెందిన పాకనాటి శివ ఏప్రిల్ 13న డ్రైవింగ్ లైసెన్సు లేకుండా మద్యం తాగి ద్విచక్రవాహనాన్ని నడుపుతుండగా అడ్డాకుల పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. నిందితుడిని పోలీసులు సోమవారం జిల్లా కేంద్రంలోని సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చారు. దీంతో నిందితుడికి నాలుగు రోజులు జైలు శిక్ష, రూ.2వేల జరిమానాను జడ్జీ విధించినట్లు ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

ఆధ్యాత్మికతను పెంపొందించడమే లక్ష్యం

భూత్పూర్ : ప్రజలల్లో ఆధ్మాత్మికతను పెంపొందించడమే లక్ష్యంగా త్రైత సిద్ధాంత గ్రంథాల ఇంటింటా తిరిగి వివరిస్తున్నట్లు త్రైత సిద్ధాంతం -ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక మద్దిగట్ల కమిటీ అధ్యక్షుడు వి.రాఘవేంద్ర అచారి అన్నారు. సోమవారం మండలంలోని మద్దిగట్లలో ప్రచారం చేశారు. కేసిరెడ్డి శ్రీనివాసులు, రవికుమార్, మనోహర్, రమేష్, యాది ,శంకర్, మంజుల, సబిత పాల్గొన్నారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లను స్వచ్ఛందంగా తొలగించాలి

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటి పరిధిలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి సోమవారం పిలుపునిచ్చారు. ఎస్వీపీ నగర్‌లో శిథిలావస్థలో ఉన్న ఇంటి కూల్చివేసే పనులను ఆమె పరిశీలించారు. వర్షాలు వస్తే ఇబ్బందులు వస్తాయని ముందే తొలగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సుంకసారి రమేష్, ఉమాశంకర్‌గౌడ్‌లు పాల్గొన్నారు.

పార్కు పరిశీలన

20వ వార్డులో పార్కు స్థలాన్ని చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి పరిశీలించారు. పార్కుస్థలంలో సుందరీకరణ పనులు చేపట్టేందుకు పరిశీలించినట్లు ఆమె వెల్లడించారు. త్వరలోనే అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆమె ప్రకటించారు.

రైస్ మిల్లుల వద్ద రైతుల ఆందోళన

అడ్డాకుల: మండలంలోని గుడిబండ శివారులో ఉన్న రెండు రైస్ మిల్లుల వద్ద సోమవారం రైతులు ఆందోళన చేపట్టారు. మూసాపేట మండలానికి చెందిన రైతుల వరి ధాన్యాన్ని గుడిబండ మిల్లులకు కేటాయించారు. కాగా ఇక్కడి మిల్లర్లు క్వింటాలుకు నాలుగైదు కిలోల తరుగును తీసి ధాన్యం కొంటామని, లేకుంటే లేదని మొండికేశారు. దీంతో మూసాపేట జెడ్పీటీసీ సభ్యుడు ఇంద్రయ్యసాగర్, రైతు బంధు అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, కోఆప్షన్ జమీర్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనర్సింహ్మ, కొండయ్య వెళ్లి మిల్లర్లతో చర్చించారు. అయినా వారు వినలేదు. దీంతో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ ఫోన్‌లో డీఎస్ఓ బాలరాజు, మూసాపేట ఎంఏఓ రాజేందర్‌రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. వెంటనే అక్కడికి వచ్చిన అధికారులు మిల్లర్లతో మాట్లాడారు. తరుగు తీయకుండానే ధాన్యం కొనాలని సూచించారు. మిల్లులో ఉన్న ధాన్యం బస్తాను తూకం వేయగా ఉండాల్సిన దాని కంటే కొంత ధాన్యం ఎక్కువగానే ఉన్నట్లు తేలింది. దీంతో బస్తాల్లో ధాన్యం ఎక్కువగానే ఉండగా మరేందుకు తరుగు తీస్తారని అధికారులు మిల్లర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనాలని డీఎస్ఓ బాలరాజు, జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ మిల్లర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఖలీద్, యూసుఫ్‌అలీ, నాయకులు దాసర్‌పల్లి రాజు, రవివర్ధన్ తదితరులు ఉన్నారు.



మిల్లర్లతో మాట్లాడుతున్న అధికారులు, నాయకులు

పెద్దపల్లిలో చౌడేశ్వరి బోనాలు

జడ్చర్ల టౌన్: మండలంలోని పెద్దపల్లిలో చౌడేశ్వరి (చౌడమ్మ) బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన గంపలలో నూతన ధాన్యాలు ఉంచి తలపై పెట్టుకుని సంప్రదాయ నృత్యాలు, పోతురాజుల విన్యాసాలతో ఊరేగింపు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ హాజరై పూజలు నిర్వహించారు.

వైభవంగా కల్యాణం

నవాబుపేట: ఇప్పటూర్‌లో సోమవారం ఎంపీటీసీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఊరేగింపు చేపట్టారు. ఆర్గనైజర్ నవనీత్‌రావు, సర్పంచ్ అబ్దుల్లా, నర్సింగ్‌రావు, రాఘవేందర్, నరేష్, బన్సిలాల్, మహేష్, రాంచంద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

అడ్డాకుల: మండల కేంద్రానికి చెందిన జములమ్మ అనారోగ్యానికి గురై మరణించగా సోమవారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వేర్వేరుగా పరామర్శించారు. జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబాని రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. బీజేపీ నియోజకవర్గ నాయకుడు దేవరకద్ర బాలన్న, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్‌లు చెరో రూ.5వేలను పంపడంతో వాటిని స్థానిక నాయకులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ ఫైల్‌పై సీఎం కేసీఆర్ సంతకం చేసినందుకు సోమవారం స్థానిక తెలంగాణచౌరస్తాలో ఆయన చిత్రపటానికి కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్, అధ్యాపకులు వెంకటరాములు, కరుణశ్రీ, రజిత, ప్రవళిక, రెహానాబేగం, వేదనాని తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మార్కెట్‌లో లావాదేవీలు

దేవరకద్ర: మార్కెట్ యార్డులో మంగళవారం నుంచి తిరిగి లావాదేవీలు ప్రారంభం కానున్నాయి. రెండు రోజులుగా వరుస సెలవులతో మార్కెట్‌లో ఎలాంటి క్రయవిక్రమాలు జరగలేదు. కాగా ప్రస్తుతం వరి ధాన్యం, ఆముదాలు మార్కెట్‌కు అమ్మకానికి వస్తున్నాయి.

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలోని బోయపల్లి వార్డులో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులను సోమవారం బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. అనంతరం కార్మికులకు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పత్తి వెంకట్రాములు, టీచర్ లక్ష్మీనారాయణయాదవ్, షకీల్, మోతిలాల్‌నాయక్, నర్సిములు, శరత్, సత్యం, ఆంజనేయులు, వినోద్, నాగిరెడ్డి, శ్రీనివాయక్, మాసయ్య, రాజుకుమార్, గోపాల్, బాలరాజ, యాదయ్య పాల్గొన్నారు.

యువతి వివాహానికి రూ.లక్ష సాయం

అడ్డాకుల: మండలంలోని రాచాల గ్రామానికి చెందిన తండ్రిని కోల్పోయిన యువతిని సొంత డబ్బులతో చదివించడంతో పాటు వివాహానికి జెడ్పీటీసీ ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆర్థిక సాయం అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. రెండేళ్ల క్రితం గ్రామానికి చెందిన ఖాసీం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. ఆయనకు భార్యతో పాటు ఐదుగురు ఆడ పిల్లలు ఉన్నారు. నాడు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జెడ్పీటీసీ తక్షణ ఆర్థిక సాయం అందజేయడంతో పాటు ఐదుగురు ఆడ పిల్లల్లో ఒకరిని తన సొంత డబ్బులతో చదివించి వివాహానికి సాయం చేస్తానని ప్రకటించారు. ఇందులో భాగంగా నస్రీన్‌బేగం ఇంటర్మీడియట్ చదువులకు ఇప్పటికే రూ.40వేల వరకు సాయం చేశారు. తాజాగా ఈనెల 4న నస్రీన్‌బేగం వివాహం ఉండటంతో సోమవారం రాచాలకు వెళ్లిన జెడ్పీటీసీ నస్రీన్‌కు రూ.లక్ష ఆర్థిక సాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు. పెళ్లికి సాయం చేసిన జెడ్పీటీసీకి నస్రీన్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, కోఆప్షన్ ఖాజాఫెహరీ, చంద్రమోహన్ రెడ్డి, చక్రధర్‌రెడ్డి, గంగిరెడ్డి, రాజుగౌడ్, జావిద్‌అలీ, అన్వర్, రవీందర్, రవి తదితరులు ఉన్నారు.



రాచాలలో ఆర్థిక సాయం అందజేస్తున్న జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

దేవస్థానం భూముల కౌలు వేలం

అడ్డాకుల: మండలంలోని కందూర్ శివారులో స్వయంభుగా వెలిసిన రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద సోమవారం దేవస్థానం భూముల కౌలు వేలం నిర్వహించారు. ఆలయ చైర్మన్ రమేష్‌గౌడ్, ఈఓ రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో వేలం కొనసాగింది. రూ.20వేల నగదును డిపాజిట్ చేసిన వారిని వేలంలో పాల్గొనేందుకు అనుమతిచ్చారు. ఇందులో దేవస్థానం ముందున్న ఆరు ఎకరాల భూమిని కదిరె చెన్నయ్య యాదవ్ రూ.98వేలకు దక్కించుకున్నారు. అదేవిధంగా వద్దెపల్లి శివారులో ఉన్న ఆరు ఎకరాల దేవస్థానం భూమిని కారెడ్డి నారాయణరెడ్డి రూ.50వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాములు తదితరులు ఉన్నారు.



వేలంలో పాల్గొన్న ఆలయ చైర్మన్ తదితరులు

3న టీడీపీ మినీ మహానాడు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 3 జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్‌హాల్‌లో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమని టీడీపీ మహబూబ్‌నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకాడి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాకేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. టీడీపీ పార్టీ చేపట్టిన సంస్కరణల వల్ల బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతో ప్రయోజనం చేకూరిందని, నటుడిగా, మాజీ సీఎంగా ఎన్టీఆర్ తెలుగు ప్రజల జీవితాల్లో చెరగని ముద్రవేశారని తెలిపారు. ఈనెల 3న ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నిర్వహించే కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలిపారు.



మాట్లాడుతున్న నాయకులు

వడగళ్లకు నేల రాలిన వరి

నవాబుపేట: మండలంలో సోమవారం తెల్లవారు జామున కురిసిన వడగళ్ల వర్షంతో కొల్లూర్, దేపల్లి, వెంకటేశ్వరతాండ, రెడ్యానాయక్‌తాండ, కేశవరావుపల్లి గ్రామాల్లో దాదాపుగా 80ఎకరాల్లో వరి ధాన్యం రాలిపోయింది. దీంతో మరో వారం రోజుల్లో పంట ఇంటికి వస్తుందని ఆశించిన రైతులు ఆవేదనలో మునిగిపోయారు. తమను ఆదుకోవాలని వ్యవసాయ అధికారులను కోరారు. ఈ విషయంలో గ్రామాల్లో పర్యటించి రైతులను పరిహారం అందించేలా చేస్తామని మండల వ్యవసాయ అధికారి కృష్ణకిశోర తెలిపారు.



కొల్లూర్‌లో నేల రాలిన వరి పంట